విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వెల : 2.00

### ఒక్క రోజే భారీ మొత్తంలో పంపిణీకి ఏర్పాట్లు

## మార్చి 1న లక్ష రేషన్ కార్డులు




తెలంగాణలో ఒక్క రోజే లక్ష రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.మార్చి 1వ తేదీన వీటిని పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్న జిల్లాల్లో వీటిని పంపిణీ చేయడం లేదు. ఆ రోజు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుంది. ఒకే రోజు లక్ష రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మిగతా జిల్లాల్లో మార్చి 8న అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.తెలంగాణలో సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉండగా. 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డుల జారీ ప్రక్రియపై కసరత్తు చేస్తోంది. సుమారు 6 లక్షల వరకు కొత్త కార్డులు జారీ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాల్లో 16,900 కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.కొత్తగా రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, వికారాబాద్ జిల్లాలో 22 వేలు, నాగర్‌కర్నూల్‌లో 15 వేలు, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 13 వేల చొప్పున, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి, వనపర్తి జిల్లాల్లో 6 వేల చొప్పున, హైదరాబాద్‌లో 285 మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు.

### వేములవాడ రాజన్నకు పట్టువస్త్రాలు సమర్పించనున్న

## మంత్రి పొన్నం ప్రభాకర్




వేములవాడ రాజన్న ఆలయంలో జరిగే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఈనెల 25న రాత్రి 7గంటలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనునట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అలాగే రాత్రి7.30 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున పట్టు వస్త్రాల సమర్పిస్తారు. రాత్రి 9 గంటల నుంచి భక్తులకు లఘు దర్శనం, కోడె మొక్కులు కొనసాగుతాయి.మహాశివరాత్రి 26న రాత్రి 11 గంటల నుంచి 1.30 వరకు పుర: జనులకు సర్వదర్శనం, తెల్లవారుజామున 1.30 గంటల నుంచి 2.30 గంటల వరకు దాతలు, స్థానిక అధికారులకు, మీడియాకు దర్శనం, ఉదయం 3.30 నుంచి 3.40 గంటల వరకు ఆలయ శుద్ధి, మంగళ వాయిద్యాలు, ఉదయం 3.40 నిమిషాల నుంచి 4.23 గంటల వరకు సుప్రభాతం ఉదయం 4.30 నుంచి 6 గంటల వరకు ప్రాతకాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, సాయంత్రం 6 గంటల 5 నిమిషాల నుంచి స్వామివారి కల్యాణ మండపంలో అనువంశిక అర్చకులచే మహాలింగార్చన, రాత్రి 11.35 నిమిషాలకు లింగోద్భావ కాలంలో స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

### నేటి నుండి అందుబాటులోకి మరో ఫ్లైఓవర్




హైదరాబాద్ నగర ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌ను మహాశివరాత్రి సందర్భంగా ప్రారంభించనున్నట్టు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.గోల్నాక చర్చ్ నుంచి అంబర్‌పేట్ వాణి ఫోటో స్టూడియో వరకు ఈ ఫ్లైఓవర్ విస్తరించనుంది. ఇటీవల మంత్రి కిషన్ రెడ్డి ఈ ప్రాజెక్టును పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ఈ మార్గంలో, ప్రయాణికుల ఇబ్బందులను తీర్చే దిశగా ఈ ఫ్లైఓవర్ నిర్మించామని ఆయన పేర్కొన్నారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించగా, భూసేకరణ వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పనులను వేగవంతం చేయాలని కోరారు. భూసేకరణ కోసం ఇప్పటికే రూ. 2.51 కోట్లు చెల్లించినప్పటికీ, నేషనల్ హైవే అథారిటీకి భూమి అప్పగించలేదని మంత్రి విమర్శించారు. అలాగే, ఫ్లైఓవర్ కింద రోడ్డు అభివృద్ధి, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ఇప్పటివరకు రూ. 338 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. ఎప్పటి నుంచో ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ ప్రజలకు, ఈ శివరాత్రి నుండి కొంతవరకు ఉపశమనం లభించనుంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే, వరంగల్, ఖమ్మం ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని కిషన్ రెడ్డి అన్నారు. నగర వాసులకు మరింత అనుకూలంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహాకుంభమేళా..
## భక్తులకు కొత్త ఆంక్షలు



144 సంవత్సరాలకు వచ్చిన మహాకుంభమేళలో పాల్గొనేందుకు దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 60 కోట్ల మందికి పైగా ఈ వేడుకలో పాల్గొని పవిత్రస్నానాలు చేశారు.అయితే ఆ ఆధ్యాత్మిక ఉత్సవం బుధవారంతో ముగియనుంది. మరోవైపు అదే రోజు మహా శివరాత్రి కావడంతో భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. దీంతో యోగి సర్కార్ భక్తులకు కొత్త ఆంక్షలు విధించింది.కుంభమేళకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది సర్కార్. భక్తుల రద్దీ దృష్ట్యా గతంలో జరిగిన అవాంఛనీయ ఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్గా ప్రకటించారు. నిత్యవసరాల కోసం వచ్చే వాహనాలనే అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు తమ సమీప ఘాట్లలోనే పవిత్రస్నానాలు చేయాలని స్పష్టం చేశారు. ఉచిత ఆహారం, వైద్యసదుపాయాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

### టన్నెల్ లోపల ప్రాజెక్ట్ మేనేజర్ ఫోన్ రింగ్ అయింది

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




ఎస్ఎల్?బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని, టన్నెల్‌లో చిక్కుకున్నవారిని ఎలాగైనా బయటకు తెస్తామనే నమ్మకం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. "లోపల ఉన్న ప్రాజెక్ట్ మేనేజర్ ఫోన్ రింగ్ అయ్యింది. అక్కడ బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ అందుబాటులో ఉంది. ఘటన జరిగిన రోజు ఆయన తన భార్యతో మాట్లాడినట్టు తెలిసింది. మేం ఆయన ఫోన్‌కు కాల్ చేయగా మొదట రింగ్ అయ్యి, తర్వాత స్విచ్ఛాఫ్ అయ్యింది. సైబర్ సెక్యూరిటీ సహకారంతో ఫోన్ ట్రేస్ చేస్తున్నాం" అని తెలిపారు. సోమవారం టన్నెల్ వద్ద జయ్ ప్రకాశ్ సంస్థ క్యాంప్ కార్యాలయంలో రాబిన్ కంపెనీ ప్రతినిధి గ్రేస్, ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధి, టన్నెల్ వర్క్స్ ఎక్స్ పర్ట్ ఇంజినీర్ క్రిస్ కూపర్ తో కలిసి మంత్రి వెంకట్?రెడ్డి రివ్యూ నిర్వహించారు. ఇందులో డిజాస్టర్ మేనేజ్ మెంట్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆర్ ఎఫ్ ప్రతినిధులు, జయ్ ప్రకాశ్ సంస్థ ప్రతినిధులు, ఇరిగేషన్ సీఈ అజయ్ కుమార్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న 8 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

# ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉన్నది



**జహీరాబాద్, ఫిబ్రవరి 25 (మన వార్త):** పట్ట బద్రులను ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉన్నదని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ కమిటి ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ఆదర్శ నగర్ లో ఏర్పాటు చేసిన పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభను ఏర్పాటు చేశారు. యువజన కాంగ్రెస్ జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో శివసేన రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగులకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన బీజేపీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో ఇప్పటి వరకు సుమారు 56 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. నిరుద్యోగులకు, పట్ట బద్రులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఉట్నూరు నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం, కోర్టు కేసులంటూ నోటిఫికేషన్ నిలిపివేయడంతో పట్ట బద్రులు నిరాశ్రయులు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, సిడిసి ఛైర్మన్ ముబిన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, జహీరాబాద్ పార్లమెంటు స్థాయి సీనియర్ నాయకులు సిద్దం ఉజ్జ్వల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# గడప గడపకు వెళ్ళి పట్టభద్రుల తో ఓటు వేయించాలి

**–డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి..**



**జహీరాబాద్, ఫిబ్రవరి 25 (మన వార్త):** పట్ట భద్రుల గడప గడపకు వెల్లి ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరు నరేందర్ రెడ్డి కి ఓటు వేయించాలని యువజన కాంగ్రెస్ నాయకులకు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణం లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో ఉజ్వల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. యువజన కాంగ్రెస్ నాయకులు తలచుకుంటే, ప్రతి పట్టభద్రుల ను కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయించగలరని అన్నారు. పట్ట భద్రులకు ఉద్యోగాల భరోసాను కల్పించాలని అన్నారు. ఈ ఎన్నికల ప్రచారం కానీ, గెలుపు కానీ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం ఉంటుందని అన్నారు. భవిష్యత్తు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలానా విధానాన్ని వివరించాలని, ఒక్కో యువజన కాంగ్రెస్ నాయకుడు కనీసం 10 మంది పట్ట భద్రులను కలిసి వారు ఓటు వేసే వరకు బాధ్యత తీసుకోవాలని కోరారు.

# ఎన్నికల్లో చెప్పారురోడ్డు వేసి ప్రజల కష్టాలు తీర్చండి



**జహీరాబాద్, ఫిబ్రవరి 25 (మన వార్త):** రోడ్డు వేసి ప్రజల కష్టాలు తీర్చాలని గుంజెట్టి, రాంతీర్థ్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం హద్నూర్ గ్రామం నుండి గుంజేట్టి, రాం తీర్థ్ గ్రామాలకు వెళ్ళే రోడ్డు పూర్తిగా కంకర తేలి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు విలపిస్తున్నారు. నిత్యావసరాల కొరకు జహీరాబాద్ పట్టణంతో పాటు ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే కంకర తేలిన రోడ్డుతో నానా కష్టాలు పడుతున్నామని అంటున్నారు. రోడ్డుపై కనీసం మట్టైన వేయించాలని, కంకర తేలిన రోడ్డుపై ప్రయాణానికి వయోవృద్ధులు, చిన్న పిల్లలు, అనారోగ్యులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సందర్భంలో రోడ్డు వేస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటి కైనా రోడ్డు వేసి ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

# ఈర్ల చెరువు పార్క్ లేదా బీర్ల చెరువా..

**–జనసేన పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి....**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (మనవార్త ప్రతినిధి)**

శేరిలింగంపల్లి మంజీర పైప్లైన్ రూట్ లో ని ఈర్ల చెరువు పార్క్ అనారోగ్యకరమైన పరిస్థితుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. చెరువు అభివృద్ధి కోసం మేయర్ విజయలక్ష్మి దత్తత తీసుకున్నప్పటికీ, పనులు కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. డ్రైనేజీ నీరు నేరుగా చెరువులోకి%ా% ఆరోగ్యానికి ముప్పు చెరువును సంరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే డ్రైనేజీ నీటిని నేరుగా చెరువులో కలిపేస్తున్నారు. దీంతో భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. ప్రజలు తాగునీటికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాకింగ్ ట్రాక్ లేదు%ా% అభివృద్ధి పేరుతో మోసం, వాకింగ్ ట్రాక్ పూర్తిగా ధ్వంసమై, ప్రజలకు వాడే పరిస్థితి లేదు. మంజూరైన నిధులు ఎక్కడా కనిపించకుండా, కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. చెరువు వద్ద అసాంఘిక కార్యకలాపాలు బీర్ బాటిళ్లతో నిండిపోయిన ప్రాంగణం. పర్యావరణ పరిరక్షణ అనే మాటలు మాటలుగానే మిగిలిపోయాయి. అభివృద్ధి లేకపోవడం ఒక్కటే కాదు, పార్క్ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారాయి. ఎటు చూసినా బీర్ బాటిళ్లు, చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, చెరువు పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని శేర్లింగంపల్లి జనసేన పార్టీ, ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ జనరల్ సెక్రటరీ నిరంజన్ , చందా నగర్ డివిజన్ అధ్యక్షులు బి అరుణ్ కుమార్, చందా నగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఉలిసి శ్రీనివాస్ రావు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్, రమా రాహుల్ వివిధ కో ఆర్డినేటర్ లు, నాయకులు, జన సైనికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బాణోత్ వీరు మరణం సిపిఎం పార్టీకి సీతంపేట పంచాయతీకి తీరని లోటు వీరు సంస్మరణ

# సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 25 (మనవార్త ప్రతినిధి )**రాంజీ తండా గ్రామంలో బాణోత్ వీరు సంస్మరణ సభ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు భూక్య శంకర్ అధ్యక్షతన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాణోత్ వీరు తన చిన్ననాటి నుంచి సిపిఎం పార్టీ పట్ల ఎర్ర జండా పట్ల అమితమైన ప్రేమతోటి ఈ ప్రాంత ఉద్యమం నిర్మాత కామ్రేడ్ కాసాని ప్రియమైన శిష్యుడుగా కాసాని లక్ష్మీ నగర్ ఇళ్లస్థలాలు లేనటువంటి పేదలకు నిరుపేదలకు సుమారు 40 మందికి పట్టాలు వచ్చేదాకా పోరాటం చేసినటువంటి వ్యక్తిని ఈ ప్రాంతంలో మౌలిక వసతులు కోసం కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రోడ్డు మంచినీళ్లు సౌకర్యం కల్పించాలని కోరుతూ అనేక సందర్భాల్లో ప్రభుత్వ విధానాలను వెంటపడుతూ ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేసి ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి వ్యక్తి బాణోత్ వీరు అని కాసాని లక్ష్మీ నగర్ ఇళ్ల స్థలాలు ఏర్పాటులో భాగంగా ప్రభుత్వ నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా కేసులు కెళ్ళి తుదిశ్వాస వరకు సీతంపేట పంచాయతీని గెలుపు తీరాల వరకు తీసుకొచ్చి పార్టీ ఈ ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం కృషి చేసినటువంటి వ్యక్తి బాణోత్ వీరు మరణం ఈ ప్రాంతానికే కాదు సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరనిలోటని భాను తీరు ఆశాను లక్ష్యాలను కొనసాగించడమే మన ముందున్న కర్తవ్యం అని మంచి మనిషి బాణోత్ వీరు అని అంతిమ యాత్రలో వేలాదిగా జనం పాల్గొని జననీరాజాలను పలికినాన్ని వీరు ఈ ప్రాంతం ఏదైతే అభివృద్ధి చెందాలని కోరుకొనుడు ఆ ప్రాంత అభివృద్ధి నిర్మాణానికి కృషి చేసినటువంటి వీరు ఆశయాలు లక్ష్యాలను కొనసాగించుంటే మనం ముందున్న కర్తవ్యం అని ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య భద్రాది కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్. టిఆర్ఎస్ మండల నాయకులు సత్యనారాయణ సంపు గిరిజన సంఘం నాయకులు అమర్ సింగ్ బాణోత్ వీరు కుమారుడు బానోత్ సాయి వారి అమ్మగారు రామిని గారు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కరరావు కొండె కృష్ణ బాణోత్ కూమారి నల్లగొపు పుల్లయ్య బాలు వెంకటేశ్వర్లు జ్యోతిరావు జగన్ మద్దెబోయిన గోవర్ధన్ కుమారి చిలకా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పలు సీసీ రోడ్లకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 25 (మనవార్త ప్రతినిధి)**

శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 65 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..అలిండ్ సొసైటీ, భాగ్యలక్ష్మి నగర్ ఫేస్ –2 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పిఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు,ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పద్మరావు, అలిండ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, భాగ్యనగర్ ప్రెసిడెంట్ మోహన్ ప్రసాద్, అలిండ్ సొసైటీ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ ప్రకాష్, రామ్ రెడ్డి, సాయి రెడ్డి, రంగారావు, కిషోర్, చందు, వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వరా రెడ్డి శర్మ, చిన్ని సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, ఖయుమ్, శ్రీనివాస్, భాగ్యనగర్ ఫేస్ 2 సెక్రటరీ పద్మారెడ్డి, సెక్రటరీ సూర్య జనార్ధన్, మల్లేష్, నటరాజ్, జగన్నాథ్ రావు, నాగేశ్వర్ రావు, ఈశ్వర్ రావు, శ్రీధర్, బాలకృష్ణ, సాయి రెడ్డి, ముస్తఫా, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రంజాన్ మాసం నేపథ్యంలో మౌలిక వసతులు....



**–అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**–మతసామరస్యానికి ప్రతీకగా జిల్లాను నిలపాలి..**
**–డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు హనుమంత రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. రంజాన్ మాసంలో కరెంట్ , మంచినీరు వంటి సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశుద్య చర్యలు చేపట్టాలని , మంచినీరు సౌకర్యం కల్పించాలని , వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని , విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని , ముఖ్యంగా ప్రార్ధనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలు దృష్టిలో పెట్టుకొని జరుపుకోవాలన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా జిల్లాను నిలపాలన్నారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో , మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని , రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని , సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని , అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించు కోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి శుక్రవారం లాస్ట్ శుక్రవారం రోజు మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , ఏ సి పి రాహుల్ రెడ్డి , భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , మత పెద్దలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు...

**–10వ తరగతిలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిల్ బహుమతి..**
**–విద్యార్థులు మంచి విద్యనభ్యసించి ఉన్నత స్థాయిని ఎదగాలి..**
**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నందు ఎస్సీ , ఎస్టీ , బీసీ వసతి గృహ సంక్షేమ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని , రాబోవు 23 రోజులలో పరీక్షలకు ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100 శాతం ఉత్తీర్ణత పొంది మన జిల్లాకు , తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి పరిశోధించుకోవాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ లో మంచి భోజనం అందజేస్తున్నందున సమయానికి ఫుడ్ తిని జ్ఞాపకశక్తి పెంచుకొని మంచిగా చదవాలన్నారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలగా మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. మంచిగా చదువుకొని మంచిగా చదువుకొని జిల్లాలో పదవ తరగతిలో టాప్ ఎవ్వరైతే టాప్ మార్కులు సాధిస్తారో వారికి సైకిల్ బహుమతిగా ఇచ్చి తల్లిదండ్రుల సాంఘిక సంక్షేమ అధికారి వసంతకుమారి , జేఏసీ ఛైర్మన్ ఎం ఉపేందర్ రెడ్డి , ఏఎస్ డబ్ల్యూఓ తారాబాయి , ఇంపాక్ట్ మోటివేషనల్ టీం , హెచ్ డబ్ల్యు ఓలు ప్రెసిడెంట్ ఇమాన్యూల్ , సెక్రెటరీ శైలజ , వసతి గృహ సంక్షేమ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోన్ లో హలీం విక్రయ దారులతో సమావేశం జోనల్ కమిషనర్




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 ( మనవార్త ప్రతినిధి)** జోనల్ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ సర్కిళ్లకు చెందిన శేరిలింగంపల్లి జోన్లోని హలీం విక్రయందారులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి హలీం తయారీలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, వాటిని సజావుగా పంపిణీ చేయడం గురించి వివరించారు. ఈ సమావేశంలో డా. విల్సన్ డిడి పశువైద్యాధికారి అబ్దుల్ బాసిత్ వెటర్నరీ ఆఫీసర్, అలాగే అన్ని సర్కిల్ల అసిస్టెంట్ సిటీ ప్లనర్స్ అన్ని సర్కిల అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా హాజరయ్యారు.

## నిర్దేశిత గడువులోగా ఉపాధి పనులను పూర్తి చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి25(మనవార్త ప్రతినిధి):** నిర్దేశిత ఉపాధి హామీ పనులను మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర లో రూ. 2.80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రైతుల పంట కుంట ఫార్మ్ పాండ్,రూ. 84 వేలతో నిర్మిస్తున్న పాడి పశువుల షెడ్ క్యాటిల్ షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎంతమంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యారనే వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 79 మంది ఉపాధి పనులకు హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. అదేవిధంగా మల్లికుదుర్లలో ఉద్యాన పంట సాగులో భాగంగా రూ. 2.60 లక్షల వ్యయంతో ఎకరం విస్తీర్ణంలో అత్యధిక 335 మామిడి మొక్కలు నాటిన తోటను కలెక్టర్ సందర్శించి వాటిని గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీలకు నిబంధనల మేరకు పని దినాలను కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్టు, షెడ్ నెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్దేశిత లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు. మల్లికుదుర్లలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి వాటి పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మల్లయ్య, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ సిబ్బందికి సేఫ్టీ కిట్స్ అందజేత....



**వాజేడు ఫిబ్రవరి 25 మనవార్త**

సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా నిరంతరాయమైన విద్యుత్ సరఫరా అందించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా వాజేడు విద్యుత్ ఉద్యోగులకి ములుగు డిఈ పులుసాం నాగేశ్వర్ రావు, ఏడీఈన్ ఈ.పురం ఆకిటి స్వామి రెడ్డి, వాజేడు ఏఈ అర్షద్ ఆహేమ్మద్ ఆధ్వర్యంలో ఫీల్డ్ సిబ్బందికి , ఎల్ఐ ఎస్, ఈఎల్ ఎం లకు సబ్ స్టేషన్ డ్యూటీ ఆపరేటర్స్ కి సేఫ్టీ కిట్స్ లూ, సేఫ్టీ బెల్ట్స్ సేఫ్టీ జాకెట్స్, హెల్మెట్స్, టార్చ్ లైట్స్, టూల్స్, గ్లౌజస్, గం బూట్స్ తదితర మెటీరియల్స్ అందచేశారు. ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్స్ కు అదానంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## లోవోల్టేజితో తరుచూ కాలుతున్న వ్యవసాయ మోటార్ లు



**-ట్రాన్స్ ఫార్మర్ నిర్మాణ గద్దె ధ్వంసం..**

**-ఆందోళనలో నాగారం, సుధన్ పల్లి రైతులు..**

**హసన్ పర్తి ఫిబ్రవరి25(మనవార్త ప్రతినిధి):** హసన్ పర్తి మండలం నాగారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని సూదన్ పల్లి ఫీడర్ కింద గల నాగారం గ్రామంలో లోవోల్టేజి కారణంగా వ్యవసాయ వినియోగం విద్యుత్ మోటార్ లు తరుచూ కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నాగారం గ్రామ సూదన్ పల్లి రోడ్డు కు గల తాటివనంలో కొంత మంది రైతులకు చెందిన దాదాపు 75 వ్యవసాయ వినియోగ విద్యుత్ మోటార్ లు ఒక ట్రాన్స్ ఫార్మర్ కలదు. 75 మోటార్ లకు ఒక్కటే ట్రాన్స్ ఫార్మర్ ఉండడం వల్ల విద్యుత్ సరిగా అందక, లోవోల్టేజి కారణంగా తరుచూ విద్యుత్ మోటార్ లు కాలిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ కింద మోటార్ లు కల రైతులందరు కలిసి రెండు ట్రాన్స్ ఫార్మర్ లు ఉంటే, ఒక ట్రాన్స్ ఫార్మర్ కింద సగం మోటార్ లు, మరో ట్రాన్స్ ఫార్మర్ కింద సగం మోటార్ లు ఉంటే లోవోల్టేజి బాధ ఉండదని గ్రహించి, ఈ మధ్యకాలంలో స్థానిక ఎమ్మెల్యే ను కలిసి తమ బాధను చెప్పుకొని, అదనపు ట్రాన్స్ ఫార్మర్ కావాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్త ట్రాన్స్ ఫార్మర్ మంజూరి చేయించారు. మంజూరి అయిన ట్రాన్స్ ఫార్మర్ ను బిగించుటకు రైతులు పాత ట్రాన్స్ ఫార్మర్ ప్రక్కనే ఒక గద్దెను నిర్మించారు. తమ స్థలంలో గద్దెను నిర్మించారని ఒక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు గద్దెను సోమవారం కూల్చివేశారు. దీంతో అక్కడి రైతులు ట్రాన్స్ ఫార్మర్ గద్దెను కూల్చివేయడంపై హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

## జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



**-టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత...**

**ములుగు ఫిబ్రవరి 25 మనవార్త**

జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్బంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరియు విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరార. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్, ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్లు కవ్వంపల్లి అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్, పెండెం భిక్షపతి, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గోన్నారు.

## వచ్చే వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..**



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి25(మనవార్త ప్రతినిధి):** రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్ల ను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు తెలియజేశారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి పాఠశాల, గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో వడగాలుల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రజలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయనున్నట్లు చెప్పారు. తప్పని పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తలపాగ తప్పక ధరించాలన్నారు. తెల్లని వస్త్రాలను మాత్రమే ధరించాలని, తగినంత నీరు, ద్రవపదార్థాలను తీసుకోవాలని, ఎలాంటి మత్తు పదార్థాలను సేవించకూడదని అన్నారు. వడదెబ్బకు గురైన వారిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డీవో శ్రీనివాస రావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంవో డాక్టర్ బాలకృష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఉప్పలగంప చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో20వేల ఆర్థిక సహాయం అందజేత



**ఫిబ్రవరి 25 మనవార్త ప్రతినిధి**

కడ్తాల మండల కేంద్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు ఉప్పల వెంకటేష్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్లు ఉప్పల వెంకటేష్, గంప వెంకటేష్ ల ఆధ్వర్యంలో చేయూత అందిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ .3000/- గంప చారిటబుల్ ట్రస్ట్ తరపున 2000/- చొప్పున సహాయం అందజేస్తున్నట్టు తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలో మృతి చెందిన చిన్న మైసమ్మ కుటుంబ సభ్యులకు రూ. 5000/- అదే విధంగా గోవిందాయిపల్లి గ్రామానికి చెందిన వల్లపుదాసు భారతమ్మ, కంబాలపల్లి మమత, బక్క యాదమ్మలకు ఒక్కొక్కరికి రూ .5000/- చొప్పున నలుగురు కుటుంబ సభ్యులకు రూపాయలు రూ, 20,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా ట్రస్ట్ ల చైర్మన్ లు ఉప్పల వెంకటేష్, గంప వెంకటేశ్ లు మాట్లాడుతూ సేవలను మరింత విస్తృతపరిచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు పలు విధాలుగా సేవలు అందిస్తూ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ లు రామకృష్ణ, ఎల్లా గౌడ్, మాజీ వార్డు మెంబర్ రామచంద్రయ్య, నాయకులు మంగళపల్లి నరసింహ, వెంకటేష్, కడ్తాల్ యూత్ వింగ్ అధ్యక్షుడు కొప్పు కృష్ణ, పోతుగంటి మహేష్, ఎస్ సురేష్, అంజి, శ్రీకాంత్, వేణు, మంకీ శ్రీకాంత్, జంగయ్య, సోమయ్య, గౌని శ్రీనివాస్, బ్రహ్మచారి, కే శ్రీను, రమేష్, మల్లయ్య, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి,మత్తు పదార్థాలు సేకరిస్తే కఠిన చర్యలు

**-జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్..**



**ఫిబ్రవరి25(మనవార్త ప్రతినిధి):** జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఫిబ్రవరి నెలలో నమోదైన 9 గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్ల లో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా విధికి నల్ల నీళ్లు ఇవ్వండి



**వాజేడు పిబ్రవరి 25 మనవార్త**

వాజేడు మండలంలోని చంద్రుపట్ల గ్రామపంచాయతిలోనీ గోగు తిరుపతిరావు నివసిస్తున్న వీధిలోకి గ్రామ మోటర్ నల్ల నీళ్లు,మిషన్ భగీరథ నీళ్లు రాక పన్నెండు రోజుల నుండి ఇబ్బంది పడుతున్నాం అని గ్రామ యువకుడు ఆవేదన వ్యక్తం చేసాడు.గోగు తిరుపతి రావు అను యువకుడు పంచాయతీ సెక్రటరీ రవీందర్ కు,పంచాయతీ సిబ్బందికి గణపతి రావు కు ఎంత చెప్పిన పట్టించుకోవడం అని తెలిపాడు.చంద్రుపట్ల గ్రామంలో ప్రజలకు నల్ల నీళ్లు రాకపోవడంతో నీళ్ల కొరకు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరధ అధికారులు,ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు,ఎంపీడీఓ విజయ అధికారులు స్పందించి నల్ల నీళ్లు వచ్చేవిధంగా చేయాలనీ గోగు తిరుపతి రావు అధికారులను కోరుతున్నాడు.

## హరీశ్వర్ రావు గారు ఎస్ ఎల్ బి దగ్గరికి రావడం రాజకీయ కుట్ర



**-అచ్చంపేట ఐఎన్టీయూసి తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ..**

**-పది సంవత్సరాలు పాలన చేసి పావుల పని చేయని టిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పారు..**

అచ్చంపేటలో ఈరోజు విలేకరుల సమావేశంలో ఐఎన్టిసి అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పరిపాలించారు కదా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది కేవలం నీళ్లు నిధులు నియామకాలు కదా మరి నీళ్ల గురించి పది సంవత్సరాలు ఎస్ఎల్బి గురించి ఎందుకు ఆలోచన చేయలేదు.ఆ పనిని ఎందుకు కేంద్రం ద్వారా నరేంద్ర మోడీ మీకు అత్యంత సన్నితుడే కదా మరి ఎందుకు బడ్జెట్ కేటాయించి ఆ ఎస్ ఎల్ బి పనులు ఎందుకు ప్రారంభించలేదని ఎందుకు పూర్తిస్థాయిలో దాన్ని ఆపింద్రు ఎందుకు 10 సంవత్సరాలు ఎందుకు గుర్తు రాలేదని పది సంవత్సరాలు ఎందుకు మరిచిపోయింద్రు? ఇప్పుడెందుకు మీకు యాదికొచ్చింది.కాంగ్రెస్ పార్టీ వచ్చి సంవత్సరమైంది. ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదల కోసం ప్రవేశపెడుతుంది. రుణమాఫీ. రైతుబంధు. కరెంటు ఫ్రీ. కాంగ్రెస్ పార్టీ వచ్చి మంచి పనులు చేస్తుంటే ఓర్వలేక హరీష్ రావు ఎస్ఎల్బి దగ్గరికి రావడం రాజకీయ కుట్రేనని 10 సంవత్సరాల పనులలో ప్రజలకు ఏమి చేసింది సమాధానం చెప్పాలని పదవులు పోయి ఏమి చేయాలో తోచక రాజకీయం పోయింది అనే బాధతో సతమతమవుతున్న టిఆర్ఎస్ లీడర్లు ఏదో ఒకటి ప్రజల్లోపల తీసుకుపోవాలని చెప్పి రేపు ఎస్ఎల్బీ దగ్గరికి హరీష్ రావు వస్తున్నారు. కొద్దిగ ఆలోచన ఉండాలి. ఏం మోహం పెట్టుకొని ఎస్ఎల్బీ దగ్గరికి వస్తున్నారు.10 సంవత్సరాలు ఎందుకు మీరు ఎస్ఎల్బీని ఎందుకు మీరు ఆ కొద్దిగా ఎందుకు మీరు పూర్తి చేయలేదు.దానికి ప్రజలకు సమాధానం చెప్పాలి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అన్నీ తెలుసు వారు కాంగ్రెస్ మంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు ఆలోచన విధానం ఉన్నది మరి ఎందుకు పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి మరి నీళ్ల గురించి ఎందుకు ఆలోచన రాలేదు?. ప్రజలకు సమాధానం చెప్పాలి?. మీ డ్రామాలు కచ్చితంగా ప్రజలు తిప్పి కొడతారు మీ ఆలోచన విధానం సరియైనది కాదని చెప్పి అచ్చంపేట ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ ఒక ప్రకటనలో డిమాండ్ చేయడం జరిగింది.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై సబ్బని ప్రభావం



**-చక్రం తిప్పుతున్న వెంకట్...**

**- 20వేల మందితో వెంకట్ జూమ్ మీటింగ్...**

**- అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కార్యాచరణ...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):**

ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ జెన్ ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ ప్రభావం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలంగా పడే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. వెంకట్ 20వేల మంది పట్టభద్రులతో జూమ్ మీటింగ్లో పలు విషయాలపై దిశా నిర్దేశం చేసినట్టు తెలుస్తోంది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, జిల్లాల పరిధిలోని పట్టభద్రులు పెద్ద ఎత్తున ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పాల్గొని సబ్బని వెంకట్ సందేశాన్ని తీసుకున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు నిరుద్యోగ సమస్యలపై పోరాడే సామర్థ్యము ఉండకపోవచ్చు అని, అసలు వారు సమస్యల పరిష్కారంపై పోరాడగలరా? నిరుద్యోగులకు సంబంధించిన నోటిఫికేషన్లు అభివృద్ధి తదితర విషయాలపై బలంగా నిలబలగలరా? అంశాలపై ప్రశ్నలు సంధించినట్టుగా సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్కు గంటల వ్యవధి ముందర అభ్యర్థులకు సబ్బని వెంకట్ టెన్షన్ కుట్టుకుందనే చర్చ సైతం రాజకీయ వర్గాల్లో జరుగుతుండడం గమనార్హం. దీంతోపాటు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఎవరికి ఓటు వేయాలని విషయంలో.. సబ్బని వెంకట్ కోడ్ లాంగ్వేజ్ లో సందేశం పంపిస్తారా? ఒకవేళ పంపితే అది ఏ మేరకు ఎవరి పేరు ప్రభావితం చూపుతుంది? అనేది చర్చనీయాశంగా మారింది. నిరుద్యోగ సమస్యల మీద చిత్తశుద్ధితో పోరాడే వారికి మాత్రమే పట్టభద్రులు నిరుద్యోగులు మద్దతు తెలుపాలనే విధంగా సభని వెంకట్ చివరకు సందేశం ఇస్తారా అనే చర్చ కూడా జరుగుతూ ఉండడం ద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్టుగా.. రాజకీయ వర్గాల్లో టాప్ నడుస్తోంది. మొత్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూస రాజకీయానికి చెక్ పెట్టేలా సభను వెంకట్ వ్యూహం ఉంటుందనేది వారి అనుచరు ద్వారా తెలుస్తోంది.

# మద్యం దుకాణాలు బంద్..



**జమ్మికుంట: ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాలు, బార్లు బంధు.తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాలలోని మూడు రోజులపాటు మద్యం షాపులు, బార్లు మూసివేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది .ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట లోని మద్యం దుకాణాలు, బార్లను ఎక్సైజ్ సిబ్బంది మూసివేశారు. చేశారు. 27 సాయంత్రం నాలుగు గంటల నుండి యధావిధిగా మద్యం దుకాణాలు కొనసాగుతాయి.

# హరిష్ రావు అరెస్ట్ డ్రామాలు ఆపు జర....



**-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హరీష్ రావు తెలంగాణ ప్రజలు ఆనందంగా ఉంటే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటారు. తెలంగాణలో లక్షల మంది ప్రజలు మీరు చేసిన కర్మకు ప్లాట్లు అమ్ముకోలేక ఎల్ ఆర్ ఎస్ లు అన్ని పెండింగ్ ఉన్నాయి. మీ పాలనలో రాష్ట్ర ఖజానాకు గండి కొట్టి పోయారు. తెలంగాణ ప్రజలు బాగుపడతారని ఎల్ఆర్ఎస్ తీసుకొస్తే డబ్బులు కట్టొద్దు.ఎల్ ఆర్ ఎస్ చేసుకోవద్దు అని అంటున్నారు. అంటే వాళ్ళ ఇండ్లలో పెళ్లిళు కాకూడదా.వాళ్ల ఇండ్లలో వాళ్లు సుఖంగా ఉండకూడదా.మీ కుటుంబంలో నలుగురు ఐదుగురు బాగుపడ్డారు..అది బాగానే ఉంది.కానీ మిగతా వాళ్ళందరూ ప్లాట్లు అమ్ముకోలేక గ్రామపంచాయతీ లేఅవుట్ లలో అక్కడక్కడ ఇబ్బంది..పడుతుంటే వాళ్లందరికీ మా ప్రభుత్వం ఒక దారి చూపించే ప్రయత్నం చేస్తుంటే మీరు ఎవరు ఫీజులు చెల్లించకండి.మీరెవరు ఏం చేయకండి అంటూ వాళ్లను తప్పుదోవ పట్టిస్తూ రోడ్లమీదకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.ఢిల్లీలో అధిష్టానానికి ముడుపులు చెల్లించడానికి ఎల్ఆర్ఎస్ డబ్బులు వాడతారని అంటున్నారు..ఎలా వాడుతారు.మీ బామ్మర్ది కేటీఆర్ వాడినట్టు.. మున్సిపల్ శాఖ డబ్బులు 50 కోట్లు తీసుకవెల్లి ఆయన దోస్త్ గాళ్ళకు అప్పనంగా ఇచ్చినట్టుగాన..?బయట అమౌంట్ గవర్నమెంట్ అకౌంట్లకు వస్తే గవర్నమెంట్ సంక్షేమం కోసం మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి పనికొస్తున్నాయి. మా ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి 24 గంటలు మేం పని చేస్తుంటే చిల్లర ప్రచారాలు చేస్తూ రాష్ట్రం బాగు పడకూడదని నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నావు. శ్రీశైలం టన్నెల్ దగ్గర జరుగుతున్న పనులను పరిశీలించడానికి వెళ్తున్న మిమ్మల్ని అరెస్టు చేయొద్దని..మీరు ముందే చెప్పడంలో ఉన్న అర్థం ఏంది.. అంటే మీరు పోతారు..మిమ్మల్ని అరెస్టు చేయాలని , రెండు రోజులు అరెస్టులతో సింపతి కూడ గట్టుకోవాలని పిచ్చి ఆలోచనలో ఉన్నారు. ఇకనైనా హరీష్ రావు ఇటువంటి పిచ్చి పిచ్చి ఆలోచనలు మానుకోండి. మేము మొదటి నుండి చెప్తూ ఉన్నాం..ప్రతిపక్ష పార్టీలు ప్రజల కోసం నిలబడాలే , ఎక్కడైనా తప్పులు జరిగితే ప్రజల తరఫున పోరాటం చేయాలనే కోరికతో ప్రతిపక్షాన్ని బతికిస్తూ ఉన్నాం..మీలాగా ప్రతిపక్షాల్ని చంపేయలేదు. హరీష్ రావు మీరు మొదట తెలంగాణ ప్రజలు 10 సంవత్సరాలు అధికారంలో పెట్టారన్న విషయాని మర్చిపోకండి.తెలంగాణ ప్రజల పుణ్యాన రబ్బరు చెప్పులు వేసుకున్న నీవు మంత్రి అయ్యావ. కోట్లకు పడగలెత్తావు..మీ కుటుంబానికి ఇంత పేరు వచ్చింది..కానీ మీరు ఇవ్వాళ ఇదే తెలంగాణ ప్రజలు బాగుపడకూడదనే పిచ్చి ఆలోచనలో ఉన్నారు. దయచేసి ఇకనైనా మీ పద్ధతి మార్చుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హితవు పలికారు.

# 24 గంటల్లో చాకచక్యంగా కేసును చేదించిన పోలీసులు..



**-తండ్రి ఆస్తికోసం తనయుడు పథకం ప్రకారం దొంగతనం...**

**-70 తులాల బంగారం, 1.5 లక్షల నగదు స్వాధీనం.**

**-అయిదుగురిపై కేసు నమోదు..**

**-పోలీసులకు పలువురు అభినందనలు.**

**హుజురాబాద్: ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ లోని ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి ఇంట్లో ఆదివారం అర్ధ రాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం తో పాటు ఏడు లక్షలు నగదు దోచుకెళ్లిన విషయం విధితమే. ఈ భారీ దొంగతనంలో పోలీస్ విచారణలో నివ్వరపోయే నిజాలు బయటపడ్డాయి.ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోడు అంటారు కానీ పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో సిఐ తిరుమల్ గౌడ్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ జీ వివరాలు వెల్లడించారు. కన్న కొడుకే తండ్రి ఆస్తి కోసం పథకం ప్రకారం దొంగతనం చేయించాడని పోలీస్ విచారణలో తేలిందని అన్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోడు అంటారు కానీ పోలీసులు పట్టుకున్నారు. రాఘవరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, అతని భార్యశాలిని కలిసి తండ్రి వద్ద ఉన్న బంగారు నగలు, నగదు కాజేసేందుకే కుట్ర పన్ని తాను నిర్వహించే హెూటల్లో పనిచేసే అమీర్ సాయం కోరాడు. అమీర్ కూడా అంగీకరించడంతో ఒక పథకాన్ని అమలు చేయాలనుకున్నారు. అమీర్ కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్ కు చెందిన సమీర్ ని ఈ దొంగతనం చేయాలని కోరడంతో సమీర్ కూడా సరే అని చెప్పి సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణ లను కలుపుకొని ఒప్పందం కు తీసుకున్నాడు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నాగరాజు నిర్వహించే హెూటల్ కి సమీర్, మున్నా, కృష్ణ కలుసుకున్నారు. హెూటల్లోనే దొంగతనం గురించి చర్చించుకుని సుపారి మాట్లాడుకున్నారు. అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్ కు డబ్బులు మద్యం తీసుకురమ్మని చెప్పగా అమీర్ వెళ్లి తీసుకువచ్చాడు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నలుగురు చేరుకున్నారు. తనపై ఎలాంటి అనుమానం రాకూడదని నాగరాజు కూడా తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. అంతా నిద్రిస్తున్న సమయంలో మరికొంత మద్యం కావాలని చెప్పడంతో అమీర్ మద్యం తీసుకువచ్చేందుకు బయటకు వెళ్తున్న సమయంలో ముందుగానే అనుకున్న విధంగా రాఘవ రెడ్డి ఇంటి ముందు ఉన్న మోటార్ ఆన్ చేసి వెళ్ళాడు. మోటర్ ఆఫ్ చేయడానికి రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైనా బయటకు వస్తే దాడికి పాల్పడవచ్చని పన్నాగం పన్నారు.ఏ చిన్న ఆధారాన్ని కూడా వదిలిపెట్టకుండా క్షుణ్ణంగా పరిశీలించి చివరికి రాఘవరెడ్డి తనయుడు నాగరాజు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని నిర్ధారణకు వచ్చి అతని అదుపులో తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దొంగతనం ఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ హుజురాబాద్ పోలీసులు 24 గంటల్లోనే నిందితులను పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇంత త్వరగా సమస్యను పరిష్కరించినందుకు కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్సై మహమ్మద్ యూనస్ అలీ, సిసిఎస్ టీం సిబ్బంది సురేందర్ పాల్, సాయి అవినాష్, టెక్ టీం సిబ్బంది ప్రదీప్, సంతోష్ తోపాటు సిబ్బందిని అభినందించారు.

# ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్....



**-హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను అకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ హనుమంత రావు.గతంలో షోకాజ్ నోటీస్ ఇచ్చిన మారని పనితీరు. వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్. పేరుకు మాత్రమే కొత్త మెనూ..పాటించటం మాత్రం పాత మెనూ. మెనూ పాటించటం లేదని ఆగ్రహం వ్యక్తపరిచిన జిల్లా కలెక్టర్.గతంలో కలెక్టర్ సందర్శించి నప్పుడు విద్యార్థినిలు స్టడీ చైర్ మరియు రైటింగ్ ప్యాడ్స్ కావాలని కోరారు. వెంటనే వాటిని మరుసటి రోజే విద్యార్థినిలకు అందజేశారు.హాస్టల్ ముందు డ్రైన్ లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. వెంటనే పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించి పనులు పూర్తి చేశారు. డ్రైన్ పనులు పూర్తి అయినందుకు విద్యార్థినిలు కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హాస్టల్ లో కొన్ని పోటీ పరీక్షల చదువుకోవడానికి సంబంధించిన పుస్తకాలు కావాలని విద్యార్థినిలు కలెక్టర్ ని కోరారు.రెండు రోజులో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ అందరి దగ్గర ఉండాలని సూచించారు. రెండు రోజులో పంపిస్తామన్నారు. జిల్లాలో ఏ హాస్టల్ లో అయినా మెనూ పాటించక పోయినా , నాణ్యమైన శుచికరమైన భోజనాని పెట్టక పోయినా సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ గౌడ్ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ



**జమ్మికుంట: ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని (మడిపల్లి కూడలి) సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తాలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ గౌడ్ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెల్లి మల్ల గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీర స్టాళ్లను హైదరాబాదులోని నక్లెస్ రోడ్ లో అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు విస్తరిస్తామని చేయలేకపోయినారు ఇప్పటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ్ లకు అన్యాయం చేసే విధంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి అట్టి ఆనవాళ్లు లేకుండా చేసే ప్రయత్నము చేస్తున్నారనీ వాపోయారు గౌడుల ఆత్మగౌరవ ప్రతీక అయినటువంటి నీరాకేఫ్ ఎలా ఎత్తివేస్తారని అన్నారు ఒకవేళ అదే జరిగినట్లయితే రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు దీనిపై ఈ ప్రాంత మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి తగు చర్యలు తీసుకొని జిల్లాల వారీగా ఏర్పాటు చేయాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ అన్ని కార్యక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు అలాగే సేఫ్టీ మొక్కులు అందిస్తావని చెప్పి ఇప్పటివరకు కూడా అందకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికే చాలామంది గౌడలు ప్రాణాలు కోల్పోయారని అంగవైకల్యంతో ఉ న్నారని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సేఫ్టీ మొక్కులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీపతికృష్ణ గౌడ్ నాగపురి రమేష్ గౌడ్, నాగపురి ప్రభాకర్ గౌడ్ ముక్కర విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ ని గెలిపించండి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):**
ఉపాధ్యాయ మిత్రులందరు ఆలోచించి ఓటు వేయాలని,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లో పోటీ చేసే వ్యక్తులు ఈసారి కార్పొరేట్ మరియు రియల్ ఎస్టేట్ రంగాల నుండి రావడం బాధాకరమైన విషయమని, ఉపాధ్యాయ సమస్యలు తెలిసినటువంటి విజ్ఞానవంతులను ఎన్నుకొని శాసనమండలి పంపించవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉందని గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో ఉంటూ ఉపాధ్యాయ సమస్యల పైన పూర్తి అవగాహన కలిగిన వై అశోక్ కుమార్ అనే నాకు మీ మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయ సమస్యల పైన గొంతు విప్పి మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ కోరారు.అనేక ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఇచ్చి శాసనమండలికి పంపేందుకు సంసిద్ధంగా ఉన్నాయని ఉపాధ్యాయులు అందరూ ఆలోచించి ఓటు వేయాలని బీ టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిలబడిన తిరుపతి టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గుంటి ఎల్లయ్య, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్, టి పి టి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్ పోశయ్య, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి పరశురాములు, టి పి టి ఎఫ్ సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు పూల రాజమౌళి, దేవానందం, సార్భద్రస్వామి, నేదురు కనకయ్య, హరికిషన్ పాల్గొన్నారు.

## దారి తీయాలని కమిషనర్ కు వినతి..



**జమ్మికుంట:ఫిబ్రవరి25 (మన వార్త ప్రతినిధి):**
కబ్జాకు గురైన రోడ్డు స్థలాన్ని కాపాడి స్థానిక వార్డు వాసులు నడవడానికి దారికి తీయాలని కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 17,20 వార్డులకు ఆనుకొని ఉన్న రైల్వే ప్రహరీ గోడకు ప్రక్కన మాస్టర్ ప్లాన్ ప్రకారం 12 ఫిట్ల రోడ్డు వుందని,ప్రస్తుతం రైల్వే ప్రహరీకి వున్న చిన్న చిన్న దారులను మూసివేస్తున్నారు. ప్రహరీ గోడకు సమీపంలోని గృహాల వారికి కొత్తపల్లి కాలని వాసులు నడవడానికి దారిలేక నానా ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే ప్రహరికి ఆనుకొని ఉన్న మున్సిపల్ స్థలాన్ని కొందరు కబ్జా చేయడంతో దారి అన్యాక్రాంతం అయిందని,గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామని,అన్యాక్రాంతానికి గురైన దారిని కాపాడి కాలని ప్రజలు నడవడానికి దారి తీయాలని కాలని వాసులు కోరుతూ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు...



**-అందరి నోట కాంగ్రెస్ అభివృద్ధి మాట...**
**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం...**
**-మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు...**

**జమ్మికుంట, ఫిబ్రవరి25(మనవార్త )**
జమ్మికుంటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జమ్మికుంట పట్టణ 29వ వార్డు మాజీ కౌన్సిలర్ రావికంటి రాజు గ్రాడ్యుయేట్ ఓట్లు కై జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించడం జరిగింది. నేరుగా ఓటర్లను మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి తెలంగాణ మరింత అభివృద్ధిలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీ గుర్తుకే ఓటు వేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలోని బ్యాలెట్ నమూనాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి క్రమ సంఖ్య 2 వద్ద 1 వేసి, మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పట్టభద్రుల సంక్షేమానికి పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్రైజర్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎస్ఎస్సి విద్యార్థుల వీడ్కోలు సమావేశం




**ములుగు ఫిబ్రవరి 25 మనవార్త**
విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా చేసుకొని చదువులో గొప్పగా రాణించి ప్రయోజకులు కావాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. ములుగు పట్టణంలోని సన్రైజర్స్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు, పాఠశాల ఐదవ వార్షికోత్సవ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ ఏజీపీ గౌతమ్ కుమార్, జిల్లా విద్యాశాఖ డిఎస్ఓ అప్పని జయదేవ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పోరిక రవీందర్, ఎండి ఫిజీషియన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరైన సమావేశంలో డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ సరాసరి వంద సంవత్సరాల జీవితంలో మొదటి ఇరవై ఐదు సంవత్సరాలు కష్టపడి చదువుల్లో రాణించినట్లయితే మిగతా డెబ్బై ఐదు సంవత్సరాలు హ్యాపీగా జీవించవచ్చని, మొదటి 25 సంవత్సరాలను ఎంజాయ్ గా తీసుకుంటే మిగతా 75 సంవత్సరాలు కష్టపడాల్సి వస్తుందని కాబట్టి విద్యార్థులు ఒక ప్రణాళికతో, పట్టుదలతో ముందుకు పోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. పరీక్ష హాల్లోకి పోయేముందు ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోవాలని చక్కనైన రైటింగ్ స్కిల్స్ తో పేపర్ ప్రజెంటేషన్ చేయాలని సూచించారు. మనం తలుచుకుంటే ఏది కష్టమైంది కాదని కష్టాన్ని ఇష్టంగా భావిస్తే అన్ని సులభమేనని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవిస్తూ వారి ఆశీస్సులతో ముందుకెళ్లాలని అలాంటివారే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలేజీ చదువుల్లో ఇష్టమైన గ్రూపును ఎంచుకోవాలని, వయసును ప్రభావితం చేసే కొన్ని అంశాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గొప్ప ఆశయం కోసం చక్కగా చదువుకోవాలని అన్నారు. ములుగు మారుమూల ప్రాంతంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉత్తమ విద్యను అందిస్తూ, నైతిక విలువలను నూరిపోస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అనేక కష్టనష్టాలను ఓర్చుకొని విజయవంతంగా పాఠశాలను నిర్వహిస్తున్న కరస్పాండెంట్ పెట్టెం రాజును అభినందించారు. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయబృందాన్ని, సిబ్బందిని అభినందించారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు చేసిన పాదపూజ కార్యక్రమం గొప్ప అభినందన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, ఎన్హెచ్ఆర్సి సోషల్ మీడియా టీం కోడిపాక రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమ నాయకులు కోగిల మహేష్, విద్యాశాఖ ప్రతినిధులు విక్రమ్ కుమార్, అంగోతు రాజు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, పాఠశాల ఫౌండర్ భరత్ కుమార్, మాజీ విఆర్ఓ సూరయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతో అలరించాయి. 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చేసిన పాదపూజ కార్యక్రమం ఎంతో ఎమోషన్, ట్రెడిషన్ గా ముచ్చట గొలిపిందని పలువురు అతిథులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యా సంస్థలో నిర్వహించాలని వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..



**జమ్మికుంట: ఫిబ్రవరి 25( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీజారిటీతో గెలిపించాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం పట్టపద్రులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి విద్యా వ్యవస్థ స్థాపించి అనేకమంది విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నత స్థాయిలో నిలబడటంలో నరేందర్ రెడ్డి కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన అనేక హామీలను ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెట్టి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను దరఖాస్తులు స్వీకరణ చేస్తుందని త్వరలోనే ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తుందని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలప్పుడు మాత్రమే తెలంగాణలో హడావిడి చేస్తదు తప్ప పేదలకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏం లేదని ఆరోపించారు. తెలంగాణలో బిజెపికి ఉనికి ఏమాత్రం లేదని ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని పట్టభద్రులు మేధావులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పుల్లూరి స్వప్న-సదానందం పట్టభద్రులను కోరారు. రానున్న రోజుల్లో విద్యార్థులు పట్టబద్రులు రైతులు పేర్కొన్న సమస్యలను ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ప్రణబ్ బాబు సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

## దేనికైనా సమయం, సందర్భం ఉంటుంది..

## పాక్ స్పిన్నర్ ఓవరాక్షన్‌పై విమర్శలు



భారత్-పాకిస్థాన్ మ్యాచ్ లో పాక్ బౌలర్ అబ్రార్ అహ్మద్ చేసిన ఓవరాక్షన్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. భారత బ్యాటర్ గిల్ ను అవుట్ చేశాక వెళ్లు అన్నట్టుగా గిల్‌కు అబ్రార్ సంజ్ఞ చేశాడు.అలా చేయడాన్ని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ తప్పుబట్టాడు. దేనికైనా సమయం, సందర్భం ఉండవా? అని మండిపడ్డాడు. జట్టు గెలుస్తున్న సందర్భంలో సంబరాలు చేసుకుంటే ఓ అర్థం ఉంటుంది, కానీ కష్టాల్లో ఉన్నప్పుడు వికెట్ పడితే సెలబ్రేషన్స్ ఏంటో అతనికే తెలియాలని అన్నారు.గిల్‌ను అబ్రార్ ఔట్ చేసిన బంతి అద్భుతం. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ, అబ్రార్ సెలబ్రేషన్ మీదే తనకు అభ్యంతరమని వసీం అక్రమ్ అన్నారు. నాకు తెలిసినంతవరకు అతనికి చెప్పడానికి ఎవరూ లేరన్నారు. అబ్రార్ అహ్మద్ వ్యవహరించిన తీరు సరిగా లేదని, టెలివిజన్‌లో చూస్తున్నప్పుడు కూడా అలాగే అనిపించిందని, ఓడిపోయాక ఓవరాక్షన్‌ను అందరూ గుర్తించారని వసీం అక్రమ్ చెప్పుకొచ్చారు. ఆతిథ్య పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ పరాజయంతో ఆ జట్టు ఇంటిముఖం పట్టింది. బంగ్లాదేశ్ పై కివీస్ విజయంతో ఆతిథ్య పాకిస్థాన్ కథ ముగిసింది. ఫిబ్రవరి 27న బంగ్లాదేశ్ తో పాకిస్థాన్ తలపడనుంది.